క్లుప్తంగా

కుక్కలకు టీకాలు వేయించాలి



సిరికొండ: పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా యాంటిరాబిస్ టీకాలను వేయించాలని మండల పశు సంవర్ధక శాఖ అధికారి బాబురావు తెలిపారు. మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో గురువారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు యాంటిరాబిస్ టీకాలను వేశారు. సర్పంచ్ రాజారెడ్డి, వెటర్నరి అసిస్టెంట్లు చంద్రశేఖర్, శ్రీనివాస్, సతీష్, గంగాదాస్ తదితరులు ఉన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



ఖలీల్‌వాడి: వచ్చే ఎన్నికల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ నాయకుడు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ పేర్కొన్నారు. నగరంలోని వెజిటెబుల్ మార్కెట్‌ను గురువారం ఉదయం ఆయన పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వర్షాకాలంలో వ్యాపారులకు వెసులుబాటుగా ఉండేలా షెల్టర్ ఏర్పాటుకు బాధ్యత తీసుకుంటానన్నారు.

హాస్టళ్ల సమస్యలు పరిష్కరించండి

సుభాష్‌నగర్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, కర్క గణేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎస్‌కే అశూర్, అనిల్, దుర్గాప్రసాద్, నికిల్, వసీం ఉన్నారు.

డ్రెయినేజీలు నిర్మించాలి

ఇందల్వాయి: మండల కేంద్రంలోని రహదారికి ఇరువైపులా డ్రెయినేజీలను నిర్మించాలని ఎంపీపీ రమేష్ నాయక్ గురువారం టోల్‌ప్లాజా హైవే మేనేజర్ గౌరినాయుడికి విన్నవించారు. డ్రెయినేజీలు లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పక్కనే ఉన్న మసీద్ వద్ద మురికి నీరు నిలిచి, దుర్గంధం వెదజల్లుతోందన్నారు. ఎంపీటీసీ చింతల కిషన్, కోఆప్షన్ సభ్యుడు షేక్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

పీఆర్టీయూతోనే బదిలీల షెడ్యూల్

సిరికొండ: పీఆర్టీయూ చేసిన ప్రతిపాదనతోనే ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో గురువారం ఆయన బదిలీల షెడ్యూల్, ఆన్‌లైన్ దరఖాస్తు గురించి వివరించారు.

బదిలీలు ప్రమోషన్లు చేపట్టాలి

నిజామాబాద్‌అర్బన్: ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని టీఎన్జీవోస్ భవన్‌లో గురువారం టీపీటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. నాయకులు నాగిరెడ్డి, రవీందర్, మహేందర్, సురేష్ తదితరులు ఉన్నారు.

నూతన పెన్షన్ విధానం రద్దు కోసం పోరాడాలి

నిజామాబాద్‌నాగారం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న నూతన పెన్షన్ విధానం రద్దు కోసం పోరాడాలని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాలన్నీ నిర్ణయించాయి. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఐక్య వేదిక ద్వారా జిల్లాస్థాయి సదస్సు నిర్వహించి, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 23న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



ధర్పల్లి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో గురువారం మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో లక్ష్మణ్, ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు స్థలాన్ని పరిశీలించారు. సర్పంచ్ ఆర్మూరు బాలరాజ్. సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి ఉన్నారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని బోర్గాం(పి) హైస్కూల్‌లో గురువారం మధ్యాహ్న భోజనాన్ని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు పరిశీలించారు. జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.. పలు ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం వడ్డించడం లేదని, మెనూ పాటించని ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షురాలు అంజలి, సహాయకార్యదర్శి కుశాల్, సంధ్య ఉన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సిరికొండ మండల కేంద్రంలో..



డిచ్‌పల్లిలో సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి/జక్రాన్‌పల్లి/ఇందల్వాయి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ (ఐఎఫ్‌టీయూ) యూనియన్, సీఐటీయూ, వివిధ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం జీపీ కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద కార్మిక సంఘాల నాయకులు ధర్నా, నిరసనలు నిర్వహించారు. అనంతరం పలువురు కార్మిక సంఘ నేతలు మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెం. 60 ప్రకారం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలన్నారు. ఈమేరకు స్థానిక అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.



ధర్పల్లి మండల కేంద్రంలో..



జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో..



ఇందల్వాయి మండల కేంద్రంలో..

బీసీలందరికీ రూ. లక్ష సాయమందించాలి

నిజామాబాద్‌నాగారం: జిల్లాలో ఉన్న బీసీ కులాల్లో అందరికీ రూ. 1లక్ష ఆర్థిక సహాయం అందించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో గురువారం బీసీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బీసీల సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేతివృత్తుల వారికి ఇస్తున్న రూ.లక్ష సహాయంపై హర్షం వ్యక్తం చేశారు. 15 కులాలకు మాత్రమే కాకుండ అన్ని కులాల వారికి ఆర్థికసాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. నగరంలో బీసీ భవనం కోసం స్థలం కేటాయించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు, నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, లక్ష్మణ్ గౌడ్, పుల్గం మోహన్, మధుసూదన్, కరిపే రవిందర్, సంజీవ్, రమణ స్వామి, బాలన్న, అనిల్, గోపి, గంగాధర్, లక్ష్మీనారాయణ, నరేష్, సాయిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ సంఘ అధ్యక్షుడు నరాల సుధాకర్

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



నగరంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు



సిరికొండ మండలంలో..

నిజామాబాద్‌నాగారం/ఖలీల్‌వాడి/సిరికొండ: జిల్లాకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గురువారం స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహించారు. నగరంలోని రైల్వే కమాన్ వద్ద టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే నగరంలోని అర్బన్ టీడీపీ కార్యాలయంలో పార్టీ నేతలు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. నాయకులు దేగాం యదాగౌడ్, సురేష్, పాల్గొన్నారు. సిరికొండ సత్యశోధక్ పాఠశాలతో పాటు గడ్కోల్‌లో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మున్సిపల్ సిబ్బందికి ఐడీ కార్డులు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ నగర కార్పొరేషన్ పరిధిలో ఉద్యోగుల భద్రత నిమిత్తం అధికారులు ఐడీ కార్డులు అందజేయనున్నారు. ఇప్పటికే ఉద్యోగుల నుంచి పూర్తి వివరాలు తీసుకోని ఐడీ కార్డులు తయారు చేయించారు. నేటి నుంచి ఐడీ కార్డులు ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ పూర్తి బయోడేటాతో అందించనున్నారు.

కార్పొరేషన్‌లో 1500 సిబ్బంది..

నగర మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, మెప్మా తదితర సెక్షన్‌లల్లోని ఉద్యోగులందరికి ఐడీకార్డులు అందజేయనున్నారు. ఇందులో రెగ్యులర్ ఉద్యోగులు 300, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 1200వరకు ఉన్నారు. ఐడీ కార్డులు ఇవ్వనున్నడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సిబ్బంది కోసం సిద్ధం చేసిన ఐడీ కార్డులు

నాల్గోటౌన్ రోడ్డుకు మోక్షం

-రూ. 25లక్షలతో బీటీ నిర్మాణం

నిజామాబాద్ సిటీ: నగరంలోని నాల్గోటౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. త్వరలో ఎన్నికలు రాబోతున్న దృష్ట్యా నాల్గోటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కన గల ఈవీఎం గోదాంలో గల ఈవీఎంలను పరిశీలించేందుకు ఇటీవల జిల్లా ముఖ్య అధికారులు ఇక్కడకు తరుచుగా వస్తూవెళ్తున్నారు. ఈక్రమంలో రోడ్డు అధ్వానంగా ఉండటంతో కొత్త రోడ్డు వేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. దీంతో మున్సిపల్ అధికారులు బస్వాగార్డెన్ నుంచి ఈవీఎం గోదాం వరకు రూ. 25లక్షలతో బీటీరోడ్డు పనులను చేపట్టారు. ప్రస్తుతం పనులు కంకర మిక్సింగ్ మెటీరియల్‌తో రోడ్డును లెవల్ చేస్తున్నారు. అనంతరం బీటీరోడ్డు వేయనున్నట్లు జోన్ ఏఈ ఇనాయత్ కరీం తెలిపారు.



నాల్గోటౌన్ మార్గంలో కొత్తగా వేస్తున్న రోడ్డు

ఆధ్యాత్మికం

సంకటహర చతుర్థి పూజలు



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గురువారం సంకటహర చతుర్థి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఆవరణలోని విజయ గణపతి ఆలయంలో భక్తులు అభిషేకాలు, అర్చనలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

సమాచారం

• ఎండీఎం నిధుల విడుదల

నిజామాబాద్‌అర్బన్: మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేసినట్లు డీఈవో దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి 8వ తరగతుల వరకు వంట నిర్వహణ నిధులు రూ.98 లక్షల 62 వేల రూపాయలు, 9వ, 10వ తరగతుల వంట నిర్వహణ ఖర్చులు రూ.89 లక్షల 64 వేల 900 , కోడిగుడ్ల నిధులు రూ.ఒక కోటి 16లక్ష 20 వేల 200 రిలీజ్ చేసినట్లు డీఈవో తెలిపారు.

• సర్టిఫికెట్లు తీసుకెళ్లండి

నిజామాబాద్‌అర్బన్: టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని డీఈవో దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జర్నలిస్టులకు చెందిన పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని డీఈవో దుర్గాప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది విద్యాసంవత్సరానికి సంబంధించి అన్ని ప్రైవేట్ పాఠశాలలు ఈ ఆదేశాలు పాటించాలని ఆయన తెలిపారు.

క్యాంపస్ కబుర్లు

• ఇన్‌చార్జి వీసీని నియమించాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీకి వెంటనే ఇన్‌చార్జి వీసీని నియమించాలని, పాలకమండలి (ఈసీ) సమావేశాల్లో చేసిన తీర్మానాలను అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. క్యాంపస్‌లోని ఆర్ట్స్ అండ్‌సైన్స్ కాలేజ్ సెమినార్ హాల్‌లో గురువారం తెయూ పీడీఎస్‌యూ కమిటీ సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు ఆమోదించారు. రాజేశ్వర్ మాట్లాడుతూ.. వర్సిటీలో సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలన్నారు.

• పార్ట్‌టైం అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులందరినీ రెగ్యులరైజ్ చేయాలని పార్ట్‌టైం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ రిక్క లింబాద్రిని, ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి రాష్ట్ర చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని వారు వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. అలాగే తెయూ కాంట్రాక్టు అధ్యాపకులు రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేశ్‌రెడ్డి
- అమృతాపూర్‌లో 'గడప గడపకు కాంగ్రెస్'



మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి

డిచ్‌పల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణ మాఫీతో పాటు ధరణి పోర్టల్ రద్దు, పంటలకు మెరుగైన మద్దతు ధర కల్పిస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అమృతాపూర్ గ్రామంలో గురువారం 'గడప గడపకు కాంగ్రెస్' ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ డిక్లరేషన్ ప్రతులను అందజేశారు. అనంతరం గ్రామ కూడలిలో ప్రచార రథంపై నుంచి మాట్లాడారు. పింఛన్ లబ్ధిదారులకు నెలకు రూ.4వేల పింఛన్ అందజేస్తామన్నారు. అమరుల త్యాగాలకు చలించి అప్పట్లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, బీఆర్ఎస్ నేతల మాయమాటలకు మోసపోకుండా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన కోరారు. నాయకులు యాదగిరి, పాలసాని శ్రీనివాస్, గంగారెడ్డి, ఎంపీటీసీ చిన్నోల్ల నర్సయ్య, రవి, మిట్టాపల్లి రాజన్న, లక్ష్మయ్య, నరేందర్, శ్రీనివాస్, భూమయ్య, డీసీసీ డెలిగేట్స్ వాసుబాబు, శ్యాంసన్ పాల్గొన్నారు.

నిరుద్యోగులను నిండా ముంచిన కేసీఆర్



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ధన్‌పాల్, నాయకులు

సుభాష్‌నగర్: ఉద్యోగ నోటిఫికేషన్లు వేయక, నిరుద్యోగ భృతి ఇవ్వక, పరీక్ష పత్రాలను లీక్ చేస్తూ సీఎం కేసీఆర్ నిరుద్యోగులను నిండా ముంచారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. నగరంలోని 36వ డివిజన్‌లో కార్పొరేటర్ మాస్టర్ శంకర్ ఆధ్వర్యంలో గురువారం గడపగడపకూ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మోదీ ప్రభుత్వం 9ఏళ్లలో చేపట్టిన పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని, అర్బన్ ఎమ్మెల్యే ఐటీ హబ్ పేరుతో ఏ ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ముద్ర రుణాలతో అనేకమంది స్వయం ఉపాధి పొందుతున్నారని, కరోనా సమయంలో వీధి వ్యాపారులకు రూ.10వేలు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేయాలని కోరారు. నాయకులు నారాయణ యాదవ్, ప్రభాకర్, లక్ష్మణ్, ధీరజ్, లక్ష్మీనారాయణ, వినోద్‌రెడ్డి, గంగోనె గంగాధర్, భరత్ భూషణ్, గుండాజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం



శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: బీజేపీ వ్యవస్థాపక నాయకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు కొనసాగించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో గురువారం శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మోదీ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించే ఆర్టికల్ 370ని రద్దు చేసి శ్యామాప్రసాద్ ముఖర్జీ కలలుగన్న ఒకే దేశం, ఒకే ప్రధాని, ఒకే రాజ్యాంగం అమలవుతోందన్నారు. 2015లో భారత ప్రభుత్వం శ్యామాప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్‌ను ప్రారంభించిందని, 300లకుపైగా ప్రాంతాలను పట్టణ కేంద్రాలుగా తీర్చిదిద్ది మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని గుర్తుచేశారు. ఇదే వారికి నిజమైన ఘన నివాళని పేర్కొన్నారు. నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, పోతన్‌కల్ లక్ష్మీనారాయణ, గోపిడి స్రవంతిరెడ్డి, నాగోళ్ల లక్ష్మీనారాయణ, బద్దం కిషన్, దొంతుల రవి, రాజశేఖర్‌రెడ్డి, కిషోర్, భరత్ భూషణ్, మాస్టర్ శంకర్, పంచరెడ్డి శ్రీధర్ పాల్గొన్నారు.

నగరంలో రక్తదాన శిబిరం



నిజామాబాద్ సిటీ: నగరంలోని జోస్ అలుక్కాస్ జ్యువెలరీ దుకాణంలో గురువారం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 50యూనిట్స్ రక్తదానం చేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు మోటూరి మురళిగుప్తా, సభ్యులు విజయ్, పోచయ్య, పురుషోత్తం, కిషన్, శ్రీనివాస్,ప్రభు, షోరూం మేనేజర్ సిమిథిస్ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,650	వెండి (కిలో)	74,000
22 క్యారెట్స్	55,916		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	గాజరుగడ్డ	35	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	80	120
బీరకాయ	50	70	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	120	150	గోబిగడ్డ	15	30
కాకరకాయ	50	70	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	50	70
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	80	110
పుదీనా	40	60	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	50	70			

- ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	రంగబలి(తెలుగు)-10.50 1.30 నర్కిల్(తెలుగు)-4.30 ఎస్‌పీవై(తెలుగు)-7.30 ఓ సాతియ(తెలుగు)-10.20
స్క్రీన్-2	భాగ్‌సాలే(తెలుగు)-10.30,4.40 7.25,10.30 ఇన్‌సైడ్స్ ది రెడ్ డీ-1.25
స్క్రీన్-3	సామజవరగమన(తెలుగు) -10.35 , 1.20,4.30,7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సామజవరగమన(తెలుగు)-12.10 రంగబలి(తెలుగు)-3.10, 9.50 ఆదిపురుష్(తెలుగు)3డీ- 6.05
స్క్రీన్-2	ఇన్‌సైడ్స్(తెలుగు)-11.20,7:11 పీఎం(తెలుగు)-1.50 ఇన్‌సైడ్స్(ఇంగ్లీష్)-4.55,10.05 భాగ్‌సాలే(తెలుగు)-7.25
స్క్రీన్-3	నర్కిల్(తెలుగు)-1.10 సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)-4.00 సామజవరగమన(తెలుగు)- 7.10 ఓ సాతియ(తెలుగు)-10.10
స్క్రీన్-4	భాగ్‌సాలే(తెలుగు)-1.05 బీబీ(తెలుగు)-3.45 రుద్రాంగి(తెలుగు)-6.30 ఎస్‌పీవై(తెలుగు)-9.30
దేవి	ఎస్‌పీవై(తెలుగు)-11.15 2.15 రుద్రంగి-6.15 9.15
నటరాజ్	భాగ్ సాలే
లలితామహల్	రంగబలి
విజయ్	ఆది పురుష్ (తెలుగు)

సంక్షిప్తం

రాజీవ్‌గాంధీ ఆడిటోరియం పనుల పరిశీలన

నిజామాబాద్‌నాగారం: నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో చేపట్టే అభివృద్ధి పనులను గురువారం ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు పరిశీలించారు. అధికారులు ఆనంద్‌సాగర్, ఏఈ శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హరిత టూరిజం హోటల్..

ఖలీల్‌వాడి: నగరంలోని హరిత టూరిజం హోటల్‌ను గురువారం సీపీఐ నాయకులు పరిశీలించారు. రాష్ట్ర టూరిజం శాఖ ఆధీనంలో నడపాల్సిన హోటల్‌ను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే ఆలోచనను టూరిజం శాఖ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు రఘురాం, గంగాధర్, అలీ ఇమ్రాన్, ఫెరోజ్, హనుమాండ్లు, సురేష్ పాల్గొన్నారు.

భూ పోరాట కేంద్రం..

ఖలీల్‌వాడి: నగరంలోని దుబ్బా ప్రాంతంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలు, భూ పోరాట కేంద్రం బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీట మునిగాయి. దీంతో గురువారం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యురాలు బెజగం సుజాతలు ఆయా ప్రాంతాలను పరిశీలించారు. నీటిని తొలగించేందుకు సహాయక కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిధుల ప్రొసీడింగ్ కాపీల అందజేత

జక్రాన్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీటీసీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల ప్రొసీడింగ్ కాపీలను ఎంపీపీ కుంచాల విమల రాజు గురువారం పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో నటరాజ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమం

జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి బీసీ ఒడ్డెర కాలనీలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ద్వారా మేస్త్రీలకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేస్త్రీలతో పాటు మేషనల్‌కు శిక్షణనిచ్చారు.

క్రీడాపోటీలు ప్రారంభం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని విజయ్ హైస్కూల్‌లో గురువారం అంతర్గత క్రీడా పోటీలను ఏసీపీ కిరణ్‌కుమార్ ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. స్కూల్ సిబ్బంది వసంత, ప్రభాదేవి పాల్గొన్నారు.

డీటీసీని కలిసిన డిప్యూటీ ఆర్ఎం

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వెంకటరమణను గురువారం డిప్యూటీ ఆర్‌ఎం(ఆపరేషన్) సరస్వతి మర్యాద పూర్వకంగా కలిశారు. సరస్వతి ఇటీవల హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు పదోన్నతిపై వచ్చారు.

ఫిట్స్‌తో ఒకరి మృతి

ఖలీల్‌వాడి: నగరంలోని ధర్మపురి హిల్స్‌కు చెందిన షేక్ బషీద్(30) ఫిట్స్ రావడంతో మృతి చెందినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. గురువారం బషీద్ అర్సపల్లిలో పని చేస్తుండగా అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో కింద పడిపోయాడు. అతడిని వెంటనే సోదరుడు సాజిద్ ఆస్పత్రి తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి భార్య హమదీబేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.